


బుధవారం 10 జూన్ 2026 | పేజీలు : 10

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి



- ఇండస్ట్రియల్ హబ్‌గా వెలుగొందుతున్న జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి
- రైతులను క్రాప్ డైవర్షన్, ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలి
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

# ప్రభుత్వ పారశాలల్లోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్

- విద్య రంగంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి
- విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలి..కలెక్టర్
- జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పారశాలల ప్రధానోపాధ్యాయులకు





# మనుషుల ప్రాణాలు తీసేందుకు ఇరిగేషన్ అనుమతులా

- కొండాపూర్ రహదారిపై నల్లమట్టిపై జారిపడుతున్న వాహనదారులు.
- ప్రమాదాలకు ఓవర్ లోడే కారణం అంటున్న గ్రామస్తులు.
- టిప్పర్లను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు ఆగ్రహం.
- ప్రజల ప్రాణాలు తీసేందుకు పంచాయతీ అనుమతులు ఇచ్చిందా
- ఇరిగేషన్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.



# మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి





**గో టు విలేజ్**

**జులై 7న మాదిగల (మ్ ర్ పి స్) జెండా పండుగను విజయవంతం చేయాలి**

**మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ (మ్ ర్ పి స్) జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి**

**హత్నూర 9జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలో ని ముచ్చర్ల గ్రామంలో సోమవారం నాడు రాత్రి మాదిగ విద్యార్థులు యువతతో మీనంపల్లి గణేష్ మాదిగ,విక్రమ్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మ్ ర్ పి స్ జిల్లా అధ్యక్షులు మైసగల బుచ్చేందర్ మాట్లాడుతూ తరతరాలుగా ద్యాపరంగా,సామాజికంగా,సాంస్కృతికంగా,ఆర్థికంగా తీవ్రంగా వెనకబా టుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం,సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి 'పద్మశ్రీ 'మందకృష్ణ మాదిగ మాదిగజాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు అందు తున్న రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్యా ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్యా, మాధ్యమిక విద్య,ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు.వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ,సామాజిక,ఆర్థిక,వ్యాపార రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సామాజిక ఆర్థిక కుల గణన సర్వేలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్న

# జహీరాబాద్ మీదుగా ప్రయాణించే ముంబై






**-హైదరాబాద్ హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ దారి మరలింపు**

**జహీరాబాద్ ప్రాంత నాయకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని జహీరాబాద్ ప్రాంతం**

**"యువకుల్లారా రండి ఈరాజకీయ నాయకుల తోటి ఏం బి కాదు మన ప్రాంతాన్ని జరుగు తున్న అన్యాయాన్ని మనమే ప్రశ్నిద్దాం**

**మొహమ్మద్ ఇమ్రాన్ బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు**

**జహీరాబాద్, జూన్ 09**(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గంలో జహీరాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందడం ఈ ప్రాంత రాజకీయ నాయకులకు ఇష్టం లేనట్టే వివరిస్తున్నారు. పేరుకే స్మార్ట్ సిటీ అభివృద్ధిలో దూరమవు తున్న ప్రాజెక్టులు మరియు బుల్లెట్ ట్రైన్ మరియు ఎయిర్ పోర్టు విషయంలో ఈ ప్రాంత రాజకీయ నాయకులు మనకెందుకులే ఎవరికివారు ఎంతసేపు ఒకరికొకరు విమర్శించుకోవడం తప్ప ఈ ప్రాంతానికి అభివృద్ధి చేయడానికి కృషి చేసింది లేదు. నేను మీకందరి కోరేటి ఒక్కటే రాబోయే భవిష్యత్ తరాల కోసం ఈ బుల్లెట్ ట్రైన్ విషయంలో గాని ఎయిర్పోర్ట్ విషయంలో గానీ నిమ్స్ ప్రాజెక్టు విషయంలో గానీ వచ్చే పరిశ్రమలకు వేరేవాళ్లు తీసుకుంటున్నారు. కొన్ని ప్రాజెక్టులు గుజరాత్ కు తరలింపు అవుతుంటే కొన్ని ప్రాజెక్టులు వరంగల్ కు సిద్దిపేటకు వేరే వేరే ప్రాంతాలకు తరలి స్తున్నారు. ఈ ప్రాంత రాజకీయ నాయకులకు నేను ప్రశ్నిస్తున్న ఎందుకు మీరు మౌనంగా ఉంటున్నారు ఈ ప్రాంతం అభివృద్ధికి మీరు సహకరించకపోతే రాబోయే ఇలాంటి ఎన్నికల్లో అయినా మీరు ఓటు హక్కు అడిగే నైతిక హక్కును కోల్పోతారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి పేరుకే స్మార్ట్ సిటీగా జహీరాబాద్ దేశం నలుమూలల స్మార్ట్ సిటీగ రూపొందుతుందని తెలిసింది కానీ ఇక్కడికి వచ్చి చూస్తే మాత్రం ఇలాంటి అభివృద్ధి లేదు ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు ఈ ప్రాంతానికి ప్రధాన రహదారుల సౌకర్యం లేదు వచ్చిన పరిశ్రమల్లోలు వెనకకు వెళ్తుంటే ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికివస్తారా ఈ నియోజక వర్గ ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తున్నారు.రాబోయే రోజుల్లో మిమ్మల్ని బహిష్కరిస్తారు నిద్ర మత్తులో కెళ్ళి లేవండి ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించండి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ పార్లమెంట్లో జహీరాబాద్ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయని ప్రశ్నించ కుండా స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు కే మాణిక్ రావు ఎందుకు మౌనంగా ఉంటున్నారు. మీరు మౌనంగా ఉంటే రాబోయే రోజుల్లో ప్రజలు మిమ్మల్ని బహిష్కరిస్తారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో వార్డు సమావేశాలు

**-డ్రగ్స్ నిర్మూలన, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన**



**అందోలు, జూన్ 9 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచ రణలో భాగంగా అందోల్ జోగిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణం లో వార్డు స్థాయి సమావేశాలు కొనసా గుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం, అవగా హన కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాలపై చర్చించేందుకు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ 10న వార్డు నెంబర్లు 14, 15, 17, 18, 19లకు సంబంధించిన సమావేశం జోగిపేటలోని వాసవి కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. సమావేశంలో డ్రగ్స్ నిర్మూలన, ప్రత్యేక ఓటరు సర్వే పై అవగాహన, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం అవసరం, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య చర్యలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అలాగే వార్డుల అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, ప్రజల సూచనలు, అవసరాలపై కూడా చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు అవసరమైన సమాచారం అందించనున్నారు. సంబంధిత వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ తిరుపతి విజ్ఞప్తి చేశారు.

## రెవెన్యూ సేవలను సజావుగా అందిస్తాం

**- ఖేడ్ ఇంచార్జీ తహసీల్దార్ రాజు పాటిల్**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 9:** ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుం డా రెవెన్యూ సేవల ను సజావు గా అందిస్తు న్నామని నారా యణఖేడ్ ఇం చార్జీ తహసీ ల్దార్ రాజు పాటిల్ తెలి పారు. మంగ ళవా రం ఆయ న విలేకరులతో మాట్లా డుతూ.. కుల, ఆదా య, నివాస తదితర ధృవీకరణ పత్రా లను నిర్ణీత గడువులో జారీ చేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు దరఖాస్తుల్లో పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలు సమర్పిస్తే సేవలను మరింత వేగంగా అందించగలమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన కొత్త మార్గదర్శకాల మేరకు భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగిన విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు సంబం ధించిన పూర్తి వివరాలను సంబంధిత కార్యాలయాల్లో తెలుసు కుని అవసరమైన పత్రాలతో రావాలని కోరారు. ప్రభుత్వ సేవల ను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించడమే తమ లక్ష్య మని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

# హైదరాబాదు-ముంబై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును జహీరాబాద్ మీదుగా మళ్లించాలి

**మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు వినతి**



**జహీరాబాద్, జూన్ 09(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రాంత అభివృద్ధిలో భాగంగా, ప్రతిష్ఠాత్మకమైన హైదరాబాదు-ముంబై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ను జహీరాబాద్ మీదుగా మళ్లించాలని కోరుతూ జహీరాబాద్ మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ నేతృత్వంలోని బృందం మాజీ ఎంపీ బీబీ పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, నిమ్జ్ వంటి భారీ ప్రాజెక్టులు ఇక్కడ వస్తున్న నేపథ్యంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం అత్యంత అవసరమని కౌన్సిలర్ స్రవంతి రవికిరణ్ పేర్కొన్నారు. గతంలో బీబీ పాటిల్ ఎంపీగా ఉన్న సమయంలోనే ఆయన చొరవతో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో జహీరాబాద్ ను ఒక స్టేషన్‌గా చేర్చడం జరిగిందని, ఇది ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని గుర్తు చేశారు. అయితే, తాజాగా సిద్ధం చేసిన డీపీఆర్లో మార్పులు చేసి, ఆ మార్గాన్ని వికారాబాద్ మీదుగా మళ్లించడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తిని, నిరాశను వ్యక్తం చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్, దీనిపై తక్షణమే స్పందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర రైల్వే మంత్రిని, సంబంధిత ఉన్నతాధికారు లను స్వయంగా కలిసి, డీపీఆర్‌లో తగిన మార్పులు చేసి బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని తిరిగి జహీరాబాద్ మీదుగా వెళ్లేలా, అక్కడ ఒక ఆధునిక రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, కోహిర్ మండల యువ నాయకుడు రాచయ్య యాదవ్, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మనుషుల ప్రాణాలు తీసేందుకు ఇరిగేషన్ అనుమతులా

కొండాపూర్ రహదారిపై నల్లమట్టిపై జారిపడుతున్న వాహనదారులు.

ప్రమాదాలకు ఓవర్ లోడే కారణం అంటున్న గ్రామస్తులు.

టిప్పర్లను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు ఆగ్రహం.

ప్రజల ప్రాణాలు తీసేందుకు పంచాయతీ అనుమతులు ఇచ్చిందా

ఇరిగేషన్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.






**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్** కొండాపూర్ పెద్ద చెరువుల నుండి నల్లమట్టి అనుమతులను మించి ఓవర్ లోడ్ తో టిప్పర్లు,లారీలు వెళ్లడం వలన రహదారిపై నల్లమట్టి పడి వర్షం కురవడంతో కొండాపూర్ గ్రామ పరిధిలో వాహనదారులు మంగళవారం సాయంత్రం రహదారిపై జారిపడ్డారు.

**నల్లమట్టి నిలిపివేయాలని గ్రామస్తుల డిమాండ్**

గోరంత అనుమతితో కొండంత నల్లమట్టిది తరలిస్తున్న కాంట్రాక్టర్లపై, ఇరిగేషన్ అధికారులపై, గ్రామపంచాయతీ పై గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులకు కక్కుర్తి పడి తమ లబ్ధి కోసం వాహనదారులను గత పది రోజుల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

**ప్రమాదాలైన ఆగని మైనింగ్ టిప్పర్లు**

గత పది రోజులుగా రోడ్డుపై ఓవర్ లోడ్ తో నల్ల మట్టి తరలించడంతో రోడ్డుపై మట్టి పడడంతో ఆ మట్టి పై వర్షం కురవడంతో రహదారిపై వెళ్లే వాహనదారులు వాహనాలు అదుపుతప్పి కింద పడ్డాయి. రహదారులు ప్రమాదాల గురవుతున్న మైనింగ్ టిప్పర్లు మాత్రం ఆపడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇరిగేషన్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలని అలాగే అనుమతులను మించి రాత్రి వేళలో నడుస్తున్న టిప్పర్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## అల్లోల్ --భారత్ నగర్ రహదారి పనులపై ఆర్‌టీఐ దాఖలు

**జహీరాబాద్, జూన్ 09(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ



పట్టణ పరిధిలోని అల్లోల్ --భారత్ నగర్ రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి మంజూరైన నిధులు, టెండర్ ప్రక్రియ, వర్క్ ఆర్డర్లు, ఖర్చు వివరాలు, బిల్లులు మరియు పనుల పురోగతిపై పూర్తి సమాచారాన్ని కోరుతూ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్రుల అశోక్ జహీరాబాద్ రోడ్లు ఌ భవనాల శాఖ (ఆర్ బి) కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల డబ్బుతో చేపట్టే అభివృద్ధి పనుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. అల్లోల్--భారత్ నగర్ రహదారి పనులకు సంబంధించి అధికారిక వివరాలను ప్రజల ముందుకు తీసుకు రావడమే ఆర్‌టీఐ దాఖలు చేయడం వెనుక ఉద్దేశమని తెలిపారు. ఆర్‌టీఐ ద్వారా లభించే సమాచారాన్ని ప్రజలకు వెల్లడించి, అవసరమైతే తదుపరి కార్యాచరణ చేపడ తామని ఎర్రుల అశోక్ పేర్కొన్నారు.

## సర్వే (సర్) నిర్వహణ పారదర్శకంగా నిర్వహించాలి: బీజేపీ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 9:**నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సర్వే (సర్) ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ అన్నారు. మంగళవారం. భారతీయ జనతా పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పట్టణంలో సర్వేను సక్రమంగా, పారదర్శకంగా నిర్వ హించాలని అధికారులను కోరారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సర్వేకు సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జి. రాజశేఖర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్ల మాణిక్, మండల అధ్యక్షులు దశరథ్, శ్రీనివాస్, పూసిన మాణిక్యం, సాయి, సగనాకర్ సురేష్, సాయందర్, విశాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 1న సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ. బాబు సింగ్ మహారాజ్



**కల్హేర్. 9.జూన్.** ప్రజా జ్యోతి కల్హేర్ మండలంలోని మెట్టుకుంట తండాలో జులై 1న భవానీ మాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాబు సింగ్ మహారాజ్, సంగ్రామ్ మహారాజ్, దేవదాస్ మహారాజ్ హాజరు కానున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భవానీ మాత యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, క్షేత్రపాలక పూజలు, బలిపూర్ణాహుతి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## సంగారెడ్డి జిల్లా అభివృద్ధిపై మంత్రుల సమగ్ర సమీక్ష

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అధికారులకు దిశానిర్దేశం



**జహీరాబాద్, జూన్ 09(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ విప్ వివేక్ వెంకటస్వామి మంగళ వారం జిల్లా అధికారులతో అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో చేపట్టిన ఈ సమావేశంలో విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, మున్సిపల్, వ్యవసాయం, మిషన్ భగీరథ, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, విద్యుత్ సరఫరా, రోడ్లు, పంచాయతీ రాజ్, కార్మిక శాఖల పనితీరుపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని, క్షేత్రస్థాయిలో పనులు పారదర్శకంగా జరగాలని మంత్రులు అధికారులను ఆదేశించారు..ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండుతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

ఇండస్ట్రియల్ హబ్‌గా వెలుగొందుతున్న జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి

రైతులను క్రాప్ డైవర్షన్, ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలి

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

గ్రామీణ ప్రాంతాల యువతులను నర్సింగ్ విద్య వైపు ప్రోత్సహించాలి

ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య మౌలిక వసతులు కల్పించాలి

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





**ప్రజా జ్యోతి ప్రతినిధి సంగారెడ్డి, జూన్ 09:** జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర కార్మిక, ఎంప్లాయిమెంట్ శాఖ మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. తాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, రవాణా, ఆర్ అండ్ బి, పిసిబి, పి ఆర్, విద్యుత్, డి ఆర్ డి ఏ, సంక్షేమ శాఖలు, ఆర్టీసీ, షుగర్ కేన్, పరిశ్రమలు, తదితర రంగాల పురోగతిపై మంగళవారం నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి జిల్లా మరింత పురోగతి సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులను క్రాప్ డైవర్షన్ వైపు ప్రోత్సహిస్తూ, లాభదాయక పంట అయిన ఆయిల్ పామ్ సాగుపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని, రైతులకు యూరియా, డీఏపీ తదితర ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సరైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, గూడు లేని పేదలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో గతంలో నిర్మించి కేటాయించని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాల మేరకు నీటి నిల్వలను నిర్వహించాలని చెప్పారు. జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన మౌలిక వసతులపై నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జాతీయ రహదారి--65 పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ కార్మికుల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు వారికి అందేలా చూడాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన అదనపు బస్సుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. హాస్పిటళ్లు, హోటళ్లు తదితర సంస్థల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించి కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సేవలు ప్రత్యక్షంగా చేరడం ముఖ్యమని అన్నారు. తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అవసరమైన బోర్‌వెల్స్ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని డయాగ్నస్టిక్ పరికరాలు, డ్రగ్స్, అవసరమైన ఇక్విుమెంట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, డయాలసిస్ సేవలకు అవసరమైన చోట అదనపు పడకల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నర్సింగ్ కళాశాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. నర్సింగ్ వృత్తికి ప్రస్తుతం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉన్నందున గ్రామీణ ప్రాంతాల యువతులను నర్సింగ్ కోర్సులు అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి 35 కిలోమీటర్ల పరిధిలో ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన డ్రైవర్ల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీలు , ఎమ్మెల్సీ, శాసనసభ్యులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ సురేష్ శేఖర్ రైతు సమస్యలను పార్టీలకతీతంగా పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతులకు న్యాయం చేయాలన్నారు. ఎంపీ రఘునందన్ రావు ప్రజలు మోసపోకుండా ఏ సర్వే నంబర్లు ఏ భూమి ఉందో తెలిసేలా వెబ్సైట్లో పెట్టాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

**నియో సిటీ రఘునాథ్ వెంచర్అక్రమాలపై అధికారుల దృష్టి.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** నియోసిటీ రఘునాథ్ వెంచర్లో అక్రమాలు అనే శీర్షక మే 30 తేదీన ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నియో సిటీ రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లో ప్రభుత్వ భూముల ఆక్రమణ, అనుమతులు లేకుండా మట్టి తరలింపు, ఇరిగేషన్ కాలువల మూసివేత, పూర్తి అనుమతులు లేకుండానే అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై ప్రజా జ్యోతి దినపత్రికలో కథనాలు వెలువడ్డాయి. కథనాల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్, జీపీఓ రాఘవేంద్రర్లు క్షేత్రస్థాయిలో వెంచర్ను మంగళవారం పరిశీలించారు. 92 సర్వే నంబర్లోని ప్రభుత్వ అసైన్మెంట్ భూములను వెంచర్ యాజమాన్యం ఆక్రమించిన స్థలాన్ని పరిశీలించారుఅక్కడి నుంచి అక్రమంగా మట్టిని తరలించిన నియో సిటీ రఘునాథ్ వెంచర్ లో ఉన్న మట్టి కుప్పలను పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, 92 సర్వే నంబర్ పరిధిలో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి వాస్తవాలను నిర్ధారిస్తామని, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవు

**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి 2 – 5 రోజుల వరకు జైలు శిక్ష.**

**ఈ సంవత్సరం ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 38 మందికి జైలు, రూ.2 వేల జరిమానా విధింపు.**

**ఒక్క క్షణం అజాగ్రత్త జీవితకాలం విషాదంగా మారవచ్చు. – జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**









ప్రజా జ్యోతి సంగారెడ్డి ప్రతినిధి : ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం కోసం జిల్లా పోలీసు శాఖ వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తోందని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణం చేయాలని ఎస్పీ సూచించారు. వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా నిండు ప్రాణాలను బలిగొంటుందని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్డుపైకి వచ్చే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారికి జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో 38 మందికి 2 నుండి 5 రోజుల వరకు జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో వాహనాన్ని నియంత్రించే సామర్థ్యం తగ్గుతుందని అన్నారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. వాహనదారులు తమ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని, అవసరమైతే ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## నూతన పెన్షన్ల కోసం పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలి

**-- 7వ వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 9:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ 7వ వార్డులో 58 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన వారు నూతన పెన్షన్ల కోసం అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని 7వ వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి కోరారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్, రేషన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే నూతన పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ పత్రాల జిరాక్స్ కాపీలను ఇంటి వద్దనే సిద్ధంగా ఉంచుకోవాలని, వార్డు ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి వాటిని సేకరిస్తారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కల్హేర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిలో ముందువరసలో. ఏ. పి. ఏం. వంశీ కృష్ణ



**కల్హే ర్. 9.జూన్. ప్రజా జ్యోతి** కల్హేర్ మండలంలోని 13 గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 76,216.8 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశారు. మొత్తం 1,600 మంది రైతుల నుంచి 1,90,542 వడ్ల సంచులను తూకం వేశారు. మహదేవపల్లి, మార్డి, మాసంపల్లి గ్రామాల్లో సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ మూడు గ్రామాల్లో 164 మంది రైతుల నుంచి 11,270 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశారు.ధాన్యం కొనుగోలు వివరాల 100 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి అయినట్లు ఏపీఎం వంశీకృష్ణ తెలిపారు. కల్హేర్ మండలంలో రైతుల నుంచి పెద్ద మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు చేయబడింది. కొనుగోలు ప్రక్రియతో పాటు డిజిటల్ నమోదు (ట్యాబ్ ఎంట్రీ) కూడా పూర్తిస్థాయిలో నిర్వహించబడినట్లు అధికారులు వెల్లడించారు.

# కల్హేర్ పీహెచ్సీ కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (ప్మసమా) సందర్భంగా ఉచిత సేవలు నిర్వహిన

డాక్టర్ జేబా అధికారి



**కల్హేర్, జూన్ 9: ప్రజా. జ్యోతి** కల్హేర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం (పీఎచ్సీ) హాల్‌లో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పృసమా) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం గర్భిణీ మహిళలకు సమగ్రఅంటేనేటల్ కేర్ (అన్సీ ) సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు మాతృత్వ సంరక్షణపై అవగాహన కల్పించడం. పీఎచ్సీ వైద్యాధికారి డాక్టర్ జేబా ప్రధాన అతిథిగా పాల్గొని గర్భిణీలకు ప్రత్యక్షంగా అన్సీ పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూచనలు ఇచ్చారు. డాక్టర్ జేబా చెప్పారు: “గర్భధారణ సమయంలో రక్తపరీక్షలు, బీపీ, షుగర్ స్థాయి, ఐరన్ స్థితి తదితర పరీక్షలు సమయానికి చేయించడం మాతృత్వ ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి నెల 9న ఉచిత వైద్యం అందించడం ద్వారా గర్భిణీ మహిళలకు పట్టుబడి ఉండే సేవలను అందిస్తున్నాం.” కార్యక్రమంలో శ్రవ్యదర్శి, బ్లడ్ ప్రెజర్ స్క్రీనింగ్, గ్లైకోసైల్ ఎంపికల మొదలైన అనేక మూల్యాంకనాలు చేయబడ్డాయి. పాల్గొన్న వైద్య సిబ్బంది, నర్సులు మరియు ఆరోగ్య కార్యకర్తలు గర్భిణీ మహిళలకు పోషణ, ఐరన్ మరియు ఫోలేట్ తీసుకునే తగిన మోతాదులు, టీకాల గురించి వివరించారు. అలాగే సరిగా డైట్, విశ్రాంతి మరియు అపాయ సూచనల గురించి సూచనలు ఇచ్చి, అనుమానాలకు ప్రత్యక్షంగా సమాధానమిచ్చారు. పీఎచ్సీ అధికారి తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో మాతృత్వసంబంధి సంక్షోభాలను ముందు గానే గుర్తించి సముచిత వైద్యం అందించడం సాధ్యమవుతుందని. పాఠ్యాంశాలుగా ప్రసవ ముందు జరగాల్సిన పరీక్షల జాబితా, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన సంప్రదింపు ఫోన్లు మరియు స్థానిక హెల్త్ వర్కర్ల వివరాలు కూడా కార్యక్రమంలో పంపిణీ చేశారు. కల్హేర్ గ్రామం నుంచి వచ్చిన అనేక గర్భిణీ మహిళలు ఈ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక ఆమఇలియ్ సభ్యుడు చెప్పారు: “ఇలా స్థానికంగా ఉచిత పరీక్షలు, సూచనలు అందిస్తూ ఉండటంతో ప్రయాణ సమస్యలు తగ్గి, సరైన ఫాలోఅప్ పొందగలుగుతున్నాం.” పీఎచ్సీ అణవచే ఈ కార్యక్రమాన్ని పునరావృతంగా నిర్వహిస్తూ, ప్రతి నెలా 9న గర్భిణీ మహిళలకు ఉచిత అన్సీ సేవలు అందించాలని ప్రకటించింది. స్థానిక ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# కల్హేర్ మండలం నుంచి 'ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సదస్సు'కు తరలివెళ్లాన మహిళలు.!






**కల్హ్ ర్. 9.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నుంచి హైదరాబాద్ పరిధి పరేడ్ గ్రౌండ్‌లో ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతున్న సదస్సులో పాల్గొనడానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో హైదరాబాద్ వైపు బయలుదేరినట్లు సమాచారం. కల్హేర్ నుంచి వచ్చిన ధూళిమట్టి, పంచాయతీ, గ్రామస్థులైన మహిళలు సదస్సు ద్వారా సాధికారత, సంక్షేమహిత ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకుంటామని, తమ హక్కుల కోసం కట్టుబడి కొనసాగుతామని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, సంఘ నిర్వాహకులు సమన్వయంగా ఏర్పాట్లు చూసారు; బస్సు సౌకర్యాలపై పర్యవేక్షణ,. సీసీ దేవి. రాములు. సిఏలు రవి ఆధ్వర్యంలో సీఎం సదస్సు సభకు వెళ్తున్న మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సదస్సులో భాగంగా మహిళా ఉపాధి, ఆర్థిక స్వావలంబన, ఆరోగ్య సంరక్షణ, మహిళల హక్కులపై సెమినార్లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా, ముఖ్యగా గ్రామీణ ప్రాంతాల మహిళల సమస్యలకు పరిష్కార మార్గాలపై దృష్టి పెట్టినట్లు చెప్పింది మండలం ప్రతినిధి. లక్ష్మి తెలిపారు. ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఏపీఎం కృష్ణ మరియు సిఏ జబ్బర్ ఆధ్వర్యంలో పచ్చ జెండా ఊపి పంపించడం జరిగింది.

## కల్హేర్ మండలంలో ప్రీ-ప్రైమరీ

**బోధకులు, ఆయా పోస్టుల నియామకానికి దరఖాస్తులు కోర బడుతున్నాయి. ఎం ఈ ఓ బి సురేష్**



**కల్హ్ ర్. 9.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణ ఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్: 2026 విద్యా సంవత్సరం నుండి కల్హేర్ మండలంలోని క్రిష్ణాపూర్, కల్హేర్, మార్డి ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులు ప్రారంభిం చబడుతున్నట్లు ఎంఈవో సురేష్ తెలియ జేశారు. అందుకు గురించి బో ధకులు మరియు ఆయా (ఆసిస్టెంట్) పోస్టుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.పోస్టుల వివరాలు: బోధకులు (అర్హత: ఇంటర్), ఆయా (అర్హత: 7వ తరగతి).దరఖాస్తుల సమర్పణ సమయం: జూన్ 9 నుంచి జూన్ 13 వరకు. దరఖాస్తు స్థలం: ఎంఈవో కార్యాలయం, కల్హేర్ మండలం. ఇతర సూచనలు: దరఖాస్తులతో సంబంధిత విద్యార్హత నిధి, గుర్తింపు పత్రాల ప్రతులు తప్పనిసరిగా సమర్పించాలి. ఎటువం టి నియామక విధులను, ఎంపిక ప్రమాణాలను లేదా వేతన వివరాలను తెలుసుకోవడానికి ఎంఈవో కార్యాలయాన్ని సంప్రదించండి..

## ప్రజా ప్రణాళికలో భాగంగా నేడు 9వ వార్డులో వార్డు సభ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 9:** ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు వివేకానంద స్కూల్ ముందు 9వ వార్డులో వార్డు సభ నిర్వహిస్తున్నట్లు 9వ వార్డు కౌన్సిలర్ బాణపూర్ రాజు తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. వార్డు పరిధిలోని కాలనీవాసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణపై ఈ సభలో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, సూచనలను సభలో తెలియజేసి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహదేవపల్లిలో ఘనంగా బోనాల అమ్మవారికి భక్తి శ్రద్ధలతో సమర్పణ నిర్వహించడం జరిగింది సర్పంచ్ మహదేవపల్లి లక్ష్మి పోచయ్య



**కల్హే ర్. 9..జూన్.** ప్రజా జ్యోతి కల్హేర్ మండలంలోని మహదేవ్పల్లి గ్రామంలో గ్రామదేవతలకు బోనాల సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాదేవ్పల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి. పోచాయ్య అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ధూప, దీప, నైవేద్యాలతో గ్రామదేవతలను ఆరాధించి గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి కోసం ప్రార్ధనలు చేశారు. సంప్రదాయ బోనాలతో మహిళలు భక్తి పారవశ్యంలో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## 95 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

**జిల్లా వ్యాప్తంగా 84,531 మంది రైతుల నుంచి 3,85,122.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు**

**66,900 మంది రైతులకు 708,04 కోట్ల రూపాయలు చెల్లింపులుజిల్లా వ్యాప్తంగా 311 కొనుగోలు కేంద్రాలు మూసివేత**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 09:** జిల్లాలో 95 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా 84,531 మంది రైతుల నుంచి 3,85,122.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,66,900 మంది రైతులకు 708,04 కోట్ల రూపాయలు చెల్లింపు జరిపామన్నారు. జిల్లా వ్యాప్తంగా 311 కొనుగోలు కేంద్రాలు మూసివేశామ న్నారు. రైతులు అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని , రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.

## జాతీయ లోక్ ఆదాలత్ పై న్యాయవాదులు పోలీసు అధికారులతో సమావేశ మైన న్యాయమూర్తులు

**సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి,**



**జహీరాబాద్, జూన్ 09(ప్రజా జ్యోతి న్యూస్)** ఈ నెల 20న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించు కొని స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి సమావేశ మయ్యారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా రాజీ పడదగ్గ కేసులు ఎక్కువగా పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. పోలీసు అధికారులు లోక్ ఆదాలత్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, కక్షిదారులకు లోక్ ఆదాలత్ ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియ జేయాలని తెలిపారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసును రాజీ చేసుకోవడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చని కక్షిదారులకు కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. మానవ సంబంధాలు యధా విధిగా కొనసాగించడానికి వీలుపడుతుందని అన్నారు. లోక్ ఆదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న న్యాయ వాదులను గాని, పోలీస్ అధికారులకు గాని, మండల అధికారులను గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏజిపి దత్తాత్రేయ రెడ్డి, పబ్లిక్ ప్రాసెక్యూటర్, డిఎస్పీ సైదా నాయక్, సీఐలు, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్ళు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది మరియు పారా లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.

## ఉద్యమ కారులనే గుర్తించండి

### ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### సమావేశం విజయవంతం చేయండి

### జె ఏ సి సమన్వయ కమిటి పిలుపు



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 09:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ను గుర్తించడానికి కే. కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం బుధవారం సాయంత్రం టీఎన్జీవో భవన్ మెదక్ లో సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్టు జె ఏ సి సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది . మంగళవారం జిల్లా కేంద్రం గుల్షన్ క్లబ్ లో విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించడంలో 1. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన, 2 .శారీరక వికలాంగులైన ,3. కేసులు నమోదైన ,4 జైలు నిర్బంధించబడిన వారిని,రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడానికి ఏర్పాటు చేసుకున్న ప్రాతిపదిక. కానీ తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,కార్మికులు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని తెలంగాణ సాధించుకున్నారు. మెదక్ జిల్లాలో జరిగిన అన్ని కార్యక్రమాలలో క్రియాశీల కంగా పాల్గొన్న వారందరి ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని నేడు జరిగే సమావేశంలో మెదక్ మండలం మరియు పట్టణం,హవేలీ గణాపుర్,పాపన్నపేట, కొల్చారం, వెల్దుర్తి, మండలాలలో పనిచేసిన ఉద్యమకారులందరూ. సాయంత్రం జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో భవన్లో జరిగే సమావేశంలో పాల్గొనవల సిందిగా మెదక్ జిల్లా ఉద్యమ జేఏసీ సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. సడిమెల యాదగిరి, శంకర్ దయాల్ చారి, బొందుగుల నాగరాజు, పీడీ ఆనందం, భూపాల్ రెడ్డి, కుమార్ మామిడి, బొమ్మల మైసయ్య, ఆకుల పెంటయ్య, కంది శ్రీనివాస్ రెడ్డి, సత్యం మనోహర్ రెడ్డి, బి కొండల్ రెడ్డి లు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్

విద్య రంగంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన

ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలి..కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ,

సన్మానాలు S.S.C లో 560 ఆ పై మార్కులు సాధించిన ఉత్తమ ప్రతిభావంతులైన

విద్యార్థులకు సన్మాన సత్కార ప్రశంసలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

















**మెదక్( ప్రజాజ్యోతి) జూన్ 09:** విద్య రంగం లో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గత సం: పదవ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. విద్యారం గంలో జిల్లా ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు.సమాజంలో వ్యక్తినీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలంటే విద్య ద్వారానే సాధ్యం అయితుందన్నారు . విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఐఐటి లలో స్థానాన్ని పొందడానికి, ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించా లన్నారు.విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మంచిస్తాయిలో ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, 560 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, ఎగ్జిక్యూటివ్ ఫైల్ , డిక్షనరీ మరియు పెన్స్ ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏఎం ఓ సుదర్శన మూర్తి, కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు , సహాయ గణాంక అధికారి నవీన్ , ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎమ్మార్పీలు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవం

**జూన్ 23,24న వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 09:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీ విశ్వయోగి విశ్వం మహారాజ్ ఆశీస్సులతో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతన దేవాలయ ప్రథమ వార్షికోత్స వం ఈ నెల జూన్ 23, 24 తేదీలలో ఘనంగా జరగనుం ది.ఈ దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామితో పాటు శ్రీ వేద వ్యాస మహర్షి,శ్రీ దక్షిణామూర్తి,శ్రీ ఆదిశం కరులు,శ్రీ గజానన మహారాజ్,శ్రీ వాసుదేవానంద సరస్వతి,శ్రీ సాయినా థులు,శ్రీ శ్రీధర మహారాజ్,శ్రీ సమర్థ రామదాసు గురుపరంపర మూర్తులు కొలువుదీరారు.ఆలయ ప్రాంగణంలో పంచవటి వృక్షాలు కూడా ప్రతిష్ఠించబడ్డాయి అని తెలిపారు, వార్షికోత్సవానికి హిమాలయాల తపోవనంలో 22 ఏళ్లుగా తపస్సు చేస్తున్న యోగ పురుషులు,12 సార్లు మానస సరోవర కైలాస యాత్ర చేసిన హిమాలయ సంత్ శ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ విచ్చేస్తున్నారు. ఆయన సహృదయంతో ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి అంగీకరించారు అని గురు పీఠం వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ తెలిపారు,రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు,హోమాలు, గురు పరంపర స్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు అని అన్నారు,శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భక్తులందరినీ ఈ పరమ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని గురుదేవుల ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## విశాఖ స్టీల్ ఘటనలో తొమ్మిదికి చేరిన మృతుల సంఖ్య

**విశాఖపట్నం :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల సంఖ్య తొమ్మిదికి చేరింది. మరో ఆరుగురు కార్మికులకు గాయాలు అయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. సోమవారం నాడు సాయంత్రం 1500 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉన్న 150 టన్నుల మోల్టెన్ మెటల్ లాడెల్ పేలిపోయి, దాదాపు 25 అడుగుల విస్తీర్ణంలో హాట్ మెటల్ ఎగసిపడింది. ఘటన సమీపంలో ఉన్న కార్మికుల మీద హాట్ మెటల్ పడడంతో, ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడంతో ప్రాణాలు తొమ్మిది మంది కోల్పోయారు. మృతులు: గోల్డ్ కుమార్ (మేనేజర్) జీవీ అప్పారావు (సైడ్ ఆపరేటర్) ప్రభాకరరావు (స్టాండ్ 3 ఆపరేటర్) జి.భానుకుమార్ (షిఫ్ట్ ఇన్చార్జి, స్టాండ్-ఆ) కృష్ణ నాగు (స్టాడ్ -4 ఆపరేటర్) రమణ (పౌడర్ కలాసీ-కాంట్రాక్ట్ వర్కర్) త్రినాథ్ (స్టాండ్ ఆపరేటర్-కాం ట్రాక్టు వర్కర్) ఎన్. అప్పలరాజుగా (స్టాండ్ ఆపరేటర్- కాంట్రాక్టు వర్కర్) గుర్తుతెలియని మరో వ్యక్తి క్షతగాత్రులు: పైడిరాజు రావూరి మల్లికార్జునరావు పల్లెల శ్రీనివాస్ అర్జున్ అప్పారావు సత్యానంద్ సూరిబాబు స్టీల్ మెల్టింగ్ షాప్) నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడంతోనే ఈ ప్రమాదం జరిగిందని కార్మికుల ఆరోపణలు. ఇదే నాటా?1లో మెటల్ రన్నింగ్ ప్రక్రియ సరిగ్గా చేయక గత నాలుగు రోజుల కింద హాట్ మెటల్ ఎగసిపడిందని, కానీ ప్రమాద తీవ్రత ఎక్కువగా లేదని, ఆరోజే జాగ్రత్త పడి ఉంటే ఇంత పెద్ద ప్రమాదం జరిగేది కాదని చెప్తున్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం ప్రకటించారు.

## గంజాయి మత్తులో యువకుల వీరంగం

**సత్తెనపల్లి :** గంజాయి మత్తులో యువకుతు వీరంగం సృష్టించారు. ఒక మహిళతో వాగ్వాదం చేసారు. వలస కూలీపై విచక్షణారహితంగా దాడి చేసారు. దాడికి పాల్పడిన యువకులు జనసేన కార్యకర్తలుగా స్థానికులు చెబుతున్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని దమ్మాలపాడులో ఘటన జరిగింది. రామాలయ నిర్మాణ పనుల కోసం వచ్చామని చెప్పినా వినిపించుకోకుండా కార్మికుడిపై దాడి జరిపారని బాధితుడు పేర్కొన్నాడు.

## అర్ అండ్ బీ ఈఎన్సీ ఇంటిపై ఏసీబీ దాడులు

**హైదరాబాద్ :** ఆర్.అండ్.బి. ఈ ఎన్ సి అధికారి మోహన్ నాయక్ పై ఏసీబీ దాడులు జరిపింది. మంగళవారం ఉదయం నుంచి మియాపూర్ లోని మోహన్ నాయక్ నివాసం లో సోదాలు కొనసాగుతున్నాయి. మోహన్ నాయక్ ఇంటి తో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఉదయం నుండి దాడులు జరగుతున్నాయి. మియాపూర్ లోని వసంత సిటీ విల్లా నెంబర్ 98 లో మోహన్ నాయక్ వుంటున్నారు.

## స్టీల్ ప్లాంట్లో జరిగిన ఘటన దురదృష్టకరం మంత్రి వాసంశెట్టి సుభాష్

**విశాఖపట్నం :** విశాఖ స్టీల్ ప్లాంట్లో జరిగిన ఘటన దురదృష్టకరం. ప్రమాదంలో గాయపడిన ముగ్గురు ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించానని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంత్రి మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందుతోంది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాం. గాయపడిన వారికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా అందజేస్తాం. కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. ప్రమాదం జరిగిన సమయంలో అవసరమైన సంఖ్యలోనే కార్మికులు విధుల్లో ఉన్నారు. ప్లాంట్లో భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాం. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో సమీకృత భవనాలు...

- మూడు నెలల ముందు ఎం పి డి ఓ కార్యాలయం అద్దె భవనంలో ఉండేది
- రైతు వేదిక నుంచే పాలన సాగిస్తున్న అధికారులు
- అధికారుల నోట్లో పచ్చి ఎలక్కాయ
- అద్దె భవనంలో పోలీస్ స్టేషన్
- ప్రభుత్వ పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయం








**మనోహరాబాద్, జూన్ 09( ప్రజా జ్యోతి )** కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో సమీకృత భవనాలు రైతు వేదిక నుంచే అధికారుల పాలన సాగింపు. ఇదంతా చూస్తుంటే అధికారుల నోట్లో పచ్చి ఎలక్కాయ తిన్నట్లుగా ఉంది. అద్దె భవనంలో పోలీస్ స్టేషన్ ప్రభుత్వ పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయం మనోహరాబాద్ పై ప్రభుత్వం చిన్న చూపు చూడటంతోనే మండల అభివృద్ధి రోజురోజుకు దిగజారి పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమీకృత భవనాలు ఏర్పాటు కోసం మాజీ మంత్రి హరీష్ రావు, శంకుస్థాపన చేసి ఏనుగుడుస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని పలువురు అటు అధికారులపై ఇటు ప్రభుత్వంపై మండిపడుతూ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే ఎక్కువగా కనిపిస్తుందా అనే అంశాలపై పలువురిలో సందేశాలు మొదలయ్యాయి. అద్దె భవనాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాల్సిన ఆదాయంతో అద్దెలు చెల్లిస్తూ అధికారులు ప్రభుత్వానికి ఎలాంటి సిఫారసు చేయడం లేదని సమీకృత భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు వాపోతున్నారు. అధికారులు ఇష్టగోష్ టో కార్యాలయాలు ఎక్కడుంటే అక్కడే పాలన సాగిస్తున్నారని దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం మరొక విశేషమని పలువురు విమర్శలు చేస్తున్నారు. నూతన మండలాలు ఏర్పాటయి సంవత్సరాలు గడిచిన అభివృద్ధి మాత్రం కనబడడం లేదని ఓట్లు రాగానే నాయకుల మాత్రం పండుగ వాతావరణం లాగా ముందుండి ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తార తప్ప అభివృద్ధిపై నాయకులకు కూడా సోయ లేకుండా పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. విలువైన అధికారం ఉన్న నాయకులు మనోరాబాదులో ఉండి లేని సమానంగా మండలంలో ఏర్పడుతుందని పలువురు ఇటు అధికారులపై అటు పాలనపై మండిపడుతున్నారు. సమీకృత భవనంలో గడ్డి వేయడానికి పనికొస్తుందే తప్ప ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడానికి పనికి రాకుండా పోతుందని రైతు వేదికలో అధికారుల పాలన కొనసాగిస్తూ ఈ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక ప్రజలు తర్జనభజన పడుతున్నారని పలువురు వాపోతున్నారు. అద్దె భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి ముమ్మాటికి ఇండ్లు గడుస్తున్న సంవత్సరం చొప్పున ఆదాయం కొల్లగొట్టినట్లయితే ఇప్పటివరకు చూస్తే వేలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లే అని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గత మూడు నెలల ముందు ఎంపీడీవో కార్యాలయం అద్దె భవనంలోనే ఉండేది ఇప్పుడు అక్కడి నుంచి రైతు వేదికకు మార్చడంతో అన్ని శాఖలు ఒకే రైతు వేదికలో ఉండటంతో ఏ శాఖ ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజల సతమతమవుతున్నారు.

# ఆత్మీయునికి అభినందనల వెల్లువ





నరేందర్ రెడ్డి కి ఘన సన్మానం
మీ కఠోర శ్రమ అందరికి స్ఫూర్తి దాయకం



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 09:** కోలాచల మల్లినాథసూరి జన్మ స్థల మైన మండల కేంద్రం కొల్చారంతో పాపన్నపేట కు చెందిన నరేందర్ రెడ్డి ది విడదీయారని అనుబంధం. వృత్తి రీత్యా కొల్చారం లోనే 14 సంవత్సరాల పాటు లైబ్రరీ లో విధులు నిర్వహించి కొల్చారం వాసిగా పేరుతెచ్చుకున్నారు. ఇటీవలే జిల్లా కేంద్రం లో పదవి విరమణ పొందిన నరేందర్ రెడ్డి ని బుధవారం ఆత్మీయ బృందం శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు.విధులు నిర్వహణలో కాకుండా కొన్ని కుటుంబాలు తన దైనా శైలిలో అభివృద్ధి చెందడానికి మార్గదర్శకు లయ్యారు. కొల్చారం లో ఏ పంక్షన్ అయినా మంచి చెడులకు హాజరవుతు అందరి మన్ననలు పొందుతున్నారు. వారి కుటుంబంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి తల్లి తండ్రుల పేరు ప్రతిష్ట నిలబెట్టి అందరితో శభాష్ అనిపించుకున్నాడు. "జీవితంలో ప్రతి మెట్టును విజయవంతంగా దాటుతూ, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న నరేందర్ రెడ్డికీ కొల్చారం పక్షాన ఆత్మీయ అభినందనలు తెలిపారు. "మీ కఠోర శ్రమ, అంకితభావంతో మీరు సాధించిన ఈ అద్భుత విజయం మా కెంతో ఆనందాన్ని ఇచ్చిందని మీ శేష జీవితం భగవంతుని ఆశీస్సులతో ఆయురా రోగ్యాలతో మీ కుటుంబ సభ్యులతో గడపాలని మీ ప్రయాణం ఇలాగే సాగాలని ఆకాంక్షించారు. ఈ అభినందన లో జె సంఘమేశ్వర్, ఆంజనేయులు, సంజీవ్ రావు, నర్సప్ప,నాగేందర్, కృష్ణ మూర్తి,శ్రీహరి గౌడ్,రాజ గౌడ్, రామకృష్ణ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,ప్రభాకర్, నర్సిములు, మనోహర్, రాజిరెడ్డి,చిన్న రాములు, అశోక్ గౌడ్,సత్యనారాయణ, ఆనంద్, శ్రీనివాస్,పాండు రంగా చారి, దశరథ్, చెన్నయ్య, సత్యనారాయణ, రాజు, లంబాడి శ్రీను,వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్,శేఖర్,గ్యాస్ కృష్ణ, సిద్దిరాములు, నాగరాజు, నజీర్, అశోక్, ఆంజనేయులు, యాదగిరి తదితరులు ఉన్నారు.

## 'ఈ 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి'

**ఇల్లెందు :** ఈనె ల 20వ తేదీన ఇల్లెందు కోర్టు పరిధిలో జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చెయ్యాలని జడ్జి స్వరూప కాటం కోరారు. మంగళవారం స్థానిక ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో సాయంత్రం ఇల్లెందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇల్లెందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్జి స్వరూప కాటం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ నెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్.హెచ్.ఓ.లు బాధ్యతగా సహకరించి రాజీ పడదగిన కేసులను ఇరువర్గాలను సమన్వయ పరిచి, ఆయా స్టేషన్లలో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీపడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, యాష్ ట్యాంకర్.. ?ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలు

**జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుండి భద్రాచలం వెళ్తున్న భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తున్న యాష్ ట్యాంకర్ లారీ మాచినేనిపేట తండా సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం ధాటికి రెండు వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో బస్సులో ఉన్న 42 మంది ప్రయాణికులు ఎటువంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటపడడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. హైదరాబాద్ వార్తలు కాగా ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇల్లెందుకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సాంబశివరావుతో పాటు, ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మాలపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోటయ్యకు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డుపై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రమాదం జరిగిన తీరుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దొంగతుర్తి వద్ద లారీ-బైక్ ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు

**ధర్మారం :** లారీ-బైక్ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎల్లంకి అనిల్ (32) అని యువకుడు ద్విచక్ర వాహనంపై ఓ పని మీద ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి వచ్చాడు. పని ముగిసిన అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీ రోడ్డు నుంచి గ్రామపంచాయతీ వద్ద ఉన్న సమ్మక్క రోడ్డు మీదుగా వస్తున్న క్రమంలో పెద్దపల్లి -- ధర్మారం ఆర్ అండ్ బి రోడ్ ధర్మారం నుంచి పెద్దపల్లి వెళుతున్న లారీ అకస్మాత్తుగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో సదరు యువకుడు ద్విచక్ర వాహనంపై నుంచి పట్టడంతో అతని తలకు దెబ్బ తగలడంతో తీవ్రమైన రక్తస్రావం జరిగింది. దీంతో స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని 108 అంబులెన్స్ వాహనంలో చికిత్స కోసం పెద్దపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ అతని పరిస్థితి నిలకడగా లేకపోవడంతో పెద్దపల్లి నుంచి అనిల్ ను కరీంనగర్ కు మెరుగైన చికిత్స

## జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపిక

**సిరికొండ :** కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా --2026 పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం జట్టును అభినందించారు. గత ఏప్రిల్ నెల 23 నుండి 26 వరకు ఆర్మూర్ క్రీడా మైదానంలో నిర్వహించిన నిజామాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ ఇండియా అండర్--11 ఛాంపియన్‌షిప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ బి విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన హర్షిత్, సతీష్, శివచరణ్, శ్రీరామ్, సాయి సృజన్, అభిరామ్, విశ్వక్ సేనా, విధ్వాన్, రిషివరుణ్ తేజ్, రిశ్విత్, పి. రిత్విక్, టి. రిత్విక్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు బాదావత్ సంతోష్, దండు అనిల్ లు కోచ్, మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు బెంగుళూరుకు వెళ్తున్న సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వేదిక వరకు చేరుకోవడం గొప్ప విజయమని, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీలు అనిల్, సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఉద్యోగాలకు నియామక పరీక్షలు... 21 ఉద్యోగాలకు 155 దరఖాస్తులు

హైదరాబాద్‌లో పరీక్షలు నిర్వహించిన అధికారులు

**వేములవాడ :** వేములవాడ రాజన్న ఆలయంలోని పలు ఉద్యోగాలకు మంగళవారం నియామక పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉద్యోగ నియామకానికి కమిటీని నియమిస్తూ జీవోను ఉత్తరాలు జారీ చేశారు. అయితే రాజన్న ఆలయంలో వైష్ణవర్చక 2, తమ్మల అర్చక 2, బ్రాహ్మణ పరిచారిక 11, డోలు, సన్నాయి 5, బ్రాహ్మణ వంట మనిషి 1, తో కలిపి మొత్తం 21 ఉద్యోగ ఖాళీలు ఉండగా ఇందులో వైష్ణవ పరిచారికకు 7, తమ్మల పరిచారకకు 7, బ్రాహ్మణ పరిచారకకు 47, బ్రాహ్మణ వంట మనిషి ఉద్యోగానికి 5, డోలు 32, సన్నాయి, 22, శృతి 35 లతో కలిసి 155 మంది దరఖాస్తు చేసుకొని పరీక్షలకు హాజరయ్యారు. హైదరాబాద్ వార్తలు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ వ్రాత, పరీక్ష, మౌఖికంగా, పరీక్షలను నిర్వహించారు. హైదరాబాదులోని తుల్జా భవన్ ఈ ఉద్యోగ నియామకాలకు అధికారులు పరీక్షలు నిర్వహించగా వేములవాడ రాజన్న ఆలయ యువ రమాదేవితో పాటు పరిపాలన అధికారులు అక్కడికి వెళ్లి పర్యవేక్షించారు.

## కరాటే విద్యార్థినికి ఎమ్మెల్యే విజయరమణారావు అభినందన

**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రుషిగాని వినూత్న నేపాల్ రాజధాని ఖాట్మండులో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అండర్-12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అంతర్జాతీయ వేదికపై రాణించి దేశానికి, పెద్దపల్లి నియోజకవర్గానికి పేరు తెచ్చిన కరాటే విద్యార్థిని వినూత్నను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం కాల్వశ్రీరాంపూర్ లో ప్రత్యేకంగా అభినందించారు. వినూత్నను శాలువాతో సన్మానించి, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన వినూత్న, ఆమె తల్లిదండ్రులను మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.